Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ
(An ISO 9001-2008 Certified Company)

Corporate Communication Wing
Seethammadhara,Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com


పత్రికాప్రకటన

# పరిశ్రమల వినియోగదారులకు అత్యాధునిక సేవలు

## హెచ్‌టి వినియోగదారుల సమావేశంలో సీఎండీ అహ్మద్ నదీమ్

విశాఖపట్నం,మార్చి 16: పరిశ్రమల వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అత్యాధునిక సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నామని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ అహ్మద్ నదీమ్ తెలిపారు. బుధవారం కార్పొరేట్ కార్యాలయంలోని ఏటీసీ భవనం సమావేశ మందిరంలో జరిగిన హెచ్‌టి వినియోగదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు.వినియోగదారులకు విద్యుత్ అవాంతరాలు లేకుండా సరఫరాచేస్తున్నామని ఆయన అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో విద్యుత్‌కు అంతరాయం ఉంటే ముందుగానే వినియోగదారులు నమోదుచేసుకున్న సెల్ ఫోన్‌నెంబరుకు సమాచారం ఇస్తున్నామని ఆయన అన్నారు. ముందస్తు సమాచారం ఇవ్వడంవల్ల పరిశ్రమల్లో విద్యుత్ ప్రత్యమ్నాయ ఏర్పాట్లుచేసుకోగలరని ఆయన అన్నారు. ఎవరైన ముందస్తు సమాచారం కోసం తమ సెల్ నెంబర్లను సంస్థలోని హెచ్‌టి విద్యుత్‌ను పర్యవేక్షించే అధికారులకు అందజేయాలని ఆయన సూచించారు. ఇప్పటివరకు చేతికే అందిస్తున్న విద్యుత్ బిల్లులు ముందస్తుగా జాప్యన్ని నివారించడానికి ఇ-మెయిల్ ద్వారా పంపించి తరువాత అసలుబిల్లును పంపిణిచేస్తామని ఆయన అన్నారు. దీనితో వినియోగదారులు బిల్లులు చెల్లింపుకోసం ముందుగా చర్యలుతీసుకోవడానికి వీలుపడుతుందని ఆయన చెప్పారు. ఇ-మెయిల్ నమోదుచేసుకోని వినియోగదారులు తమ ఇ-మెయిల్‌చిరునామాలను సంస్థకు తెలియజేయాలని ఆయన కోరారు. హైటెన్షన్ విద్యుత్ వినియోగించే వినియోగదారులతో సత్సంబందాలను కొనసాగించడానికి తరచు సమావేశాలు నిర్వహిస్తున్నామని వారి సమస్యలు ఏవైనా తమ దృష్టికితీసుకురావాలని అలాగే తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. గత రెండు సంవత్సరాలతో పోల్చితే విద్యుత్ సరఫరా ప్రస్తుతం మెరుగుగా ఉందని ఇప్పటివరకు హెచ్‌టి వినియోగదారులకు ఎలాంటి విద్యుత్ కోతను అమలు చేయడంలేదని ఆయన తెలిపారు. మార్చి 8నుంచి ఏపీఈపీడీసీఎల్‌కు విద్యుత్ కొరత 600 నుంచి 700 మెగావాట్లవరకు ఉందని కాని హెచ్‌టి వినియోగదారులకు ఎలాంటి కోతను విధించడంలేదని తెలిపారు. రానున్న రోజుల్లో మెరుగైన విద్యుత్ సరఫరాకు సీనియర్ అధికారులు ప్రయత్నాలుచేస్తున్నారని ఆయన తెలిపారు. రిలయన్స్ లిక్విడ్ న్యాచురల్ గ్యాస్ (ఆర్ఎల్ఎన్‌జి) సరఫరా రాష్ట్రనికి పెరిగితే భవిష్యత్తులోనూ పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అవాంతరాలు ఉండకపోవచ్చుని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుతం మండల కేంద్రాల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ పగటిపూట విద్యుత్ కోత ఉంటుందని రాష్ట్రనికి గ్యాస్ సరఫరామెరుగుపడితే అందరికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తకపోవచ్చని ఆయన అన్నారు. హెచ్‌టి వినియోగదారుల సమావేశాలు బాగున్నాయని వీటివల్ల తమకు ఎంతో మేలుజరుగుతుందని భవిష్యత్తులోనూ వీటిని కోనసాగించాలని పలువురు వినియోగదారులు సీఎండీకి విజ్ఞప్తిచేశారు. సర్కిల్‌స్థాయిలో లేదా కార్పొరేట్ కార్యాలయం స్థాయిలో తప్పనిసరిగా సమావేశాలు నిర్వహిస్తామని ఆయన హామినిచ్చారు. సమావేశానికి సంస్థ పరిధిలోని ఐదు జిల్లాలకు చెందిన హెచ్‌టి విద్యుత్ వినియోగదారులు హాజరై తమ సంతృప్తిని వ్యక్తంచేశారు.సమావేశంలో డైరెక్టర్ ప్రాజెక్ట్సు వి.సూర్యణారాయణ, డైరెక్టర్ ఆపరేషన్ హెచ్.వై.దొర పాల్గొన్నారు.

To
All the Bureau Chiefs/ Staff Reporters,
Print and Electronic Media,
Visakhapatnam,Vizianagaram,Srikakulam,
East Godavari,West Godavari Districts.

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

PNo: CCW/APEPDCL/Issued on Date:16-03-11